## కాంగ్రెస్‌తో రైతులకు కాళ రాత్రులే..



వేలేరు, నవంబర్ 20 : రైతులకు మూడు గంటలే కరెంట్ సరిపోతుందన్న కాంగ్రెస్ పార్టీతో రైతులకు కాళరాత్రులే. వారికి ఓటేస్తే రైతులకు మళ్లీ పాత రోజులు వస్తాయి. చీకట్లో నిద్రహారాలు మాని వ్యవసాయ బావుల వద్ద పడిగాపులు పడాల్సి వస్తది. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్‌తో రైతుల జీవితాల్లో ఇప్పుడిప్పుడే వెలుగులు కన్పిస్తున్నాయి. కాంగ్రెస్‌ను నమ్మితే రైతులకు మళ్లీ చీమ్మ చీకట్లే.. మూడు గంటల కరెంట్‌తో రైతులకు కనీసం 20 గుంటల భూమి కూడా తడవదు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. మళ్లీ ఆ పాత రోజులు వస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. రైతులకు మంచి రోజులు ఉండాలంటే మళ్ళీ తెలంగాణ ప్రభుత్వమే రావాలి

**- కొయ్యడ అశోక్, వేలేరు**

## 'ధరణి 'ని రద్దు చేస్తే దళారులొస్తరు..



వేలేరు : ఒక్క రోజులోనే భూమి రిజిస్ట్రేషన్ మార్పిడితో రైతులకు మేలు చేస్తున్న ధరణిని రద్దు చేస్తే మళ్లీ దళారుల వ్యవస్థే ఏర్పడుతుంది. భూ రికార్డుల్లో మళీ పూర్వ వివరాలు పెట్టి ధరణిని రద్దు చేస్తామని చెబుతున్న కాంగ్రెస్‌కు రైతులే తగిన బుద్ధి చెబుతారు. ధరణి రద్దు చేస్తే భూమి రిజిస్ట్రేషన్ లలో చాలా అవకతవకలు జరుగుతాయి. రైతులు అధికారుల చుట్టూ తిరాగాల్సి వస్తుంది. రిజిస్ట్రేషన్ కావాలంటే రెండు, మూడు నెలలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాలె. తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న ధరణిని కొనసాగించాల్సిందే.

**- కొయ్యడ వెంకటస్వామి, వేలేరు**





బూత్‌లను పరిశీలిస్తున్న కేంద్ర ఎన్నికల పర్యవేక్షణ అధికారి రవిశ్ గుప్త

## పోలింగ్ బూత్‌ల పరిశీలన..

ధర్మసాగర్, నవంబర్ 20: మండలంలోని సోమదేవరపల్లె మండల ప్రాథమికోన్నత పాఠశాలలో పోలింగ్ బూత్‌లను కేంద్ర ఎన్నికల పర్యవేక్షణ అధికారి, ఐఏఎస్ రావీశ్ గుప్త సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. బూత్ నంబర్ 26, 27 దేవునూర్ గ్రామం జడ్పీఎస్ఎస్ పాఠశాలలోని బూత్ నంబర్ 23, 24, 25 వరకు బూత్‌లను సందర్శించారు. మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాల బూత్ నంబర్ 33, 37 వరకు గల పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఆయన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల వద్ద కరెంట్, నీటి వసతి ఉన్నాయా? అని స్థానిక ఎంపీడీవో జవహార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



సీఎం కేసీఆర్‌కు షీల్డ్‌ను అందజేస్తున్న జడ్పీ చైర్మన్, పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాటికొండ రాజయ్య

## సీఎం కేసీఆర్‌కు జ్ఞాపిక అందజేసిన జడ్పీ చైర్మన్..

చిల్పూరు, నవంబర్ 20 : స్టేషన్ ఘన్‌పూర్ నియెజకవర్గంలో ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌కు జిల్లా పార్టీ అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమం లో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, కడియం శ్రీహరి, జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య పాల్గొన్నారు.



చిల్పూరు : చిన్నపెండ్యాల నుంచి సీఎం కేసీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్‌నాయక్, శ్రేణులు

# గులాబీ జెండా ఎగరడం ఖాయం

**ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**

చిల్పూరు, నవంబర్ 20 : స్టేషన్‌ఘన్‌పూర్‌లోని సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని చిన్నపెండ్యాల నుంచి చిల్పూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ముందుగా ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున్న సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడో సారి సీఎం కావడం ఖాయమన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు మండల బేడ బుడిగా జంగాల జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, రఘునాథ్, శివకుమార్, పీ కుమారస్వామి, కుమారస్వామి, నారాయణగిరి, సుగ్రీవాచారి, సుధాకర్, రమేశ్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

**ఘన్‌పూర్ బహిరంగ సభకు భారీగా తరలిన మండల నాయకులు**

వేలేరు : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చాగల్లులో సీఎం కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండల నాయకులు భారీగా తరలివెళ్లారు. ప్రతి గ్రామం నుంచి సుమారుగా కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు వాహనాల్లో తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి సుమారుగా వందలాది వాహనాల్లో రూ.5 వేలకు పైగా కార్యకర్తలు, బీఆర్ఎస్ శ్రేణులు సభకు వెళ్లారు. రహదారుల వెంబడి మొత్తం సీఎం సభకు వెళ్లే వాహనాలే దర్శనమిచ్చాయి. లోక్యాతండా గ్రామం నుంచి సర్పంచ్ మురావత్ అనురాధ ఆధ్వర్యంలో గ్రామస్తులు, మహిళలు సభకు వెళ్లారు. బండతండా గ్రామం నుంచి సర్పంచ్ మాలోత్ సంపత్ ఆధ్వర్యంలో యువనాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.



వేలేరు : బండతండా గ్రామం నుంచి ఘన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

**ధర్మసాగర్‌లో..**

ధర్మసాగర్ : జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ నెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిర్వహించనున్న ఈ సభకు మూడు రోజుల నుంచి బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ సభను విజయవంతం చేయడం కోసం ప్రజలను చైతన్యం చేశారు.

## కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు**

రఘునాథపల్లి, నవంబర్ 20 : బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుతోనే ని యోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని యూత్ నా యకులు రాచర్ల అనిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని కంచనపల్లిలో సోమవారం పలువురు బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. అదే విధంగా నిడిగొండ, ఇబ్రహీంపూర్, ఖిలాషాపురం గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో గ్రామ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పదేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కొత్తగా మ్యానిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు వివరిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఏ గడుపకు వెళ్లినా కేసీఆర్ పథకాలు మా కుటుంబాన్నికి అందాయి మేము కారుకే గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు చెప్పుతున్నారన్నారు. సాధుల పరశురాములు, ఎండీ నహీం, నర్సింగారావు, వంగ రాజు, కందుకూరి రాజు, గొంగళ్ల కృష్ణ, కందుకూరి బాబు, సుధాకర్, గుండె మహేందర్, రాకేశ్, రాచర్ల అశోక్ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక

లింగాలఘన్‌పూర్, నవంబర్ 20 : లింగాలఘన్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీటీసీ సభ్యుడు కేమిడి భిక్షపతి ఆ పార్టీకి రాజీనామా చేసి, సీఎం కేసీఆర్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో భిక్షపతి చేరడంతో ఆ పార్టీ ఖల్లాస్ అయినట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 7 బీఆర్ఎస్, నాలుగు కాంగ్రెస్ కైవసం చేసుకున్నాయి. సిరిపురం కాంగ్రెస్ ఎంపీటీసీ పల్లా మాధవికుమార్ ఇటీవల నిర్వహించిన సమావేశంలో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నేడు స్టేషన్‌ఘన్‌పూర్ సభలో భిక్షపతి చేరడంతో ఆ పార్టీకి ఉనికి లేకుడా పోయింది. స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర ఒంటెద్దు పోకడలతో విసిగిపోయి బీఆర్ఎస్‌లో చేరినట్లు భిక్షపతి ప్రకటించారు. కాగా, అసంతృప్తితో ఉన్న భిక్షపతిని పార్టీలోకి తీసుకురావడానికి కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి వలపన్ని పావులను కుదిపించి భిక్షపతి బీఆర్ఎస్‌లో చేర్పించి సఫలీకృతలయ్యారు.



సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న ఎంపీటీసీ సభ్యుడు భిక్షపతి